ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది. 18.03.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, న్యూజిలాండ్ దేశాలు రక్షణ, విద్య, క్రీడలు, ఉద్యానవన, అటవీ రంగాలలో ఐదు ఒప్పందాలపై సంతకాలు చేశాయి.
2. నాగ్‌పూర్ హింసలో పాల్గొన్న వారిపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.
3. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో హోం మంత్రిత్వ శాఖ, శాసనసభ కార్యదర్శులు, UIDAI ఆధార్ సంస్థ CEO తో సమావేశం నిర్వహిస్తారు.
4. ఇజ్రాయెల్ వైమానిక దాడుల వల్ల - గాజా ప్రాంతంలో పలువురు మహిళలు, పిల్లలతో సహా 200 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు.

-------------------

**PM**

భారత్, న్యూజిలాండ్ దేశాలు రక్షణ, విద్య, క్రీడలు, ఉద్యానవన అటవీ రంగాలలో ఐదు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. రెండు దేశాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించాయని కూడా ప్రకటించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో

భారత్-న్యూజిలాండ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో సహా వివిధ అంశాలపై చర్చలు జరిపారు.  రక్షణ రంగంలో ఉమ్మడి విన్యాసాలు, శిక్షణ, ఓడరేవు సందర్శనలతో పాటు, పరస్పర సహకారానికి ఒక ప్రణాళికను సిద్ధం చేస్తామని నరేంద్ర మోదీ చెప్పారు. అలాగే పరస్పర వాణిజ్యం, పెట్టుబడుల సామర్థ్యాన్ని పెంచుకునేందుకు రెండు దేశాల మధ్య స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారత్ లో న్యూజిలాండ్ తన దౌత్య సంబంధాలను పెంచుకుంటుందని లక్సన్ అన్నారు.

**NSD**

---------------------

**PRALHAD JOSHI - NAGPUR VIOLENCE**

నాగ్‌పూర్ హింసలో పాల్గొన్న వారిపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని ప్రహ్లాద్  జోషి చెప్పారు.

**--------- బైట్ - ప్రహ్లాద్ జోషి -----------**

ఈ సంఘటన వెనుక ప్రతిపక్షాలు కుట్ర పన్నాయని థానేకు చెందిన శివసేన (షిండే) వర్గం ఎంపీ నరేష్ మష్కే ఆరోపించారు. బయటి వ్యక్తులు ఈ హింసను వ్యాప్తి చేశారని దర్యాప్తులో తేలిందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా నాగ్‌పూర్‌లో శాంతి నెలకొనాలని దోషులను శిక్షించాలని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ కోరారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో శాంతిభద్రతలు కుప్పకూలిపోయాయని శివసేన (UBT) ఎంపీ ప్రియాంక చతుర్వేది

ఆరోపించారు.

**NSD**

--------------------

**Maharashtra**

మహారాష్ట్ర, నాగ్‌పూర్‌లోని మహల్ ప్రాంతంలో నిన్న సాయంత్రం మతపరమైన చిహ్నాలను ధ్వంసం చేశారనే పుకార్ల నేపథ్యంలో రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు రాళ్లు రువ్వి, వాహనాలను తగలబెట్టారు. అల్లర్లను నియంత్రించడానికి పోలీసులు చిట్నిస్ పార్క్, మహల్ ప్రాంతాలలో టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీ ఛార్జ్ జరిపారు. ఘర్షణల్లో పాల్గొన్న సంఘ వ్యతిరేక శక్తులను పట్టుకోవడానికి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని, శాంతి, సామరస్యాలు పాటించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ విజ్ఞప్తి చేశారు. నాగ్‌పూర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవీందర్ సింఘాల్ నాగ్‌పూర్‌లోని మహల్ ప్రాంతంలో భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అదనపు పోలీసు సిబ్బంది, SPRF బృందాలను నియోగించారు.

**NSD**

--------------------

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

**CEC MEET-VOTER ID AADHAAR**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో హోం మంత్రిత్వ శాఖ, శాసనసభ కార్యదర్శులు, ఆధార్ కార్డు CEO తో సమావేశం నిర్వహిస్తారు. ఆధార్ గుర్తింపు సంఖ్యను - ఓటరు ID తో అనుసంధానించడం గురించి చర్చించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. దీర్ఘకాలిక ఎన్నికల సవాళ్లను పరిష్కరించడానికి ఎన్నికల కమిషన్ అనేక చర్యలను ప్రారంభించింది. రాబోయే మూడు నెలల్లో నకిలీ ఓటరు ID సమస్యలను పరిష్కరించడం, బూత్-స్థాయి, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఏజెంట్లు వంటి క్షేత్ర స్థాయి రాజకీయ ఏజెంట్లు వహించే కీలక పాత్రలపై శిక్షణ ఇవ్వడం వంటి ముఖ్యమైన కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

**NSD**

---------------------

**Tulsi Gabbard**

బంగ్లాదేశ్‌లో హిందువులతో సహా ఇతర మైనారిటీ వర్గాలకు చెందిన వారిపై నిరంతరం జరుగుతున్న హింసపై - అమెరికా తీవ్రంగా ఆందోళన చెందుతోందని అమెరికా ఇంటెలిజెన్స్ చీఫ్ - తులసి గబ్బార్డ్ అన్నారు. ఒక ప్రైవేట్ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో - బంగ్లాదేశ్‌లో విధ్వంసకర పరిస్థితిని ఆమె విమర్శించారు.

తీవ్రవాద శక్తులను, ఇస్లామిస్ట్ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో అమెరికా వైఖరిని ఆమె వివరించారు.

---------**బైట్** ------------

బంగ్లాదేశ్‌లో మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంతో అమెరికా ప్రభుత్వం ఇప్పటికే చర్చలు ప్రారంభించిందని గబ్బార్డ్ తెలిపారు.

**NSD**

--------------------

## Israeli airstrikes

ఇజ్రాయెల్ వైమానిక దాడుల వల్ల గాజా ప్రాంతంలో పలువురు మహిళలు, పిల్లలతో సహా 200 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కాల్పుల విరమణ నిబంధనలకు సంబంధించి ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య జరిగిన చర్చలు విఫలమైన తర్వాత ఈ దాడి జరిగింది. ఇజ్రాయెల్ భద్రతా సంస్థ ISA సమన్వయంతో ఇజ్రాయెల్ రక్షణ దళాలు హమాస్ మౌలిక సదుపాయాలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. గాజాలో ఇప్పటికే క్షీణించి ఉన్న పరిస్థితి ఈ దాడితో మరింత దిగజారింది. అక్టోబర్ 7, 2023న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై దాడిని ప్రారంభించి, దాదాపు 1,200 మందిని చంపి, 251 మందిని బంధించడంతో గాజాలో వివాదం చెలరేగింది. అప్పటి నుండి, ఇజ్రాయెల్, హమాస్‌కు వ్యతిరేకంగా సైనిక చర్యను కొనసాగిస్తోంది.

**NSD**

--------------------

**CHHATTISGARH - MAOISTS**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నిన్న 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ మావోయిస్టులకు మొత్తం 29 లక్షల రూపాయల బహుమతిని ప్రకటించినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం కింద ఈ మావోయిస్టులందరికీ ఒక్కొక్కరికి 25 వేల రూపాయల ప్రోత్సాహక మొత్తాన్ని అందించారు. ఇలా ఉండగా లక్ష రూపాయల రివార్డుతో ఉన్న ఒక మావోయిస్టు నిన్న కొండగావ్ జిల్లాలో పోలీసుల ముందు లొంగిపోయాడు. కాగా దంతేవాడ జిల్లాలోని మాలెవాహి ప్రాంతంలో జరిగిన గాలింపు చర్యల్లో CRPF, జిల్లా పోలీసు దళం సంయుక్త బృందం ఐదు కిలోల IEDని స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు.

**NSD**

---------------------

**COMMERCE-JITIN PRASADA**

భారత్, యూరోపియన్ యూనియన్ దేశాలకు విశ్వసనీయ భాగస్వామి అని, భారత్, ఆ దేశాలతో పారదర్శక విధానాలు, శక్తివంతమైన ప్రజాస్వామ్యం, దీర్ఘకాలిక సంబంధాలు కలిగి ఉందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద పేర్కొన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఇండియా-యూరప్ వాణిజ్య మార్పిడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ఈ మార్పిడి భారత్, యూరోపియన్ యూనియన్ ల మధ్య విస్తృత సంబంధాలకు మార్గం సుగమం చేస్తుందని, వాణిజ్యం, పెట్టుబడి వ్యూహాత్మక సహకారానికి కొత్త మార్గాలను తెరుస్తుందని చెప్పారు. దాదాపు లక్ష 50 వేల స్టార్టప్‌లు, 100 కంటే

ఎక్కువ యునికార్న్ లతో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని జతిన్ ప్రసాద పేర్కొన్నారు.

**NSD**

--------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

-----------------------

**PM**

India and New Zealand have signed five agreements in the fields of Defence, Education, Sports, Horticulture, and Forestry. Both sides also exchanged the Authorized Economic Operator Mutual Recognition Agreement. Two countries announced the launch of negotiations on a Free Trade Agreement and negotiations on an arrangement facilitating the mobility of professionals and skilled workers. New Zealand has joined the Indo-Pacific Oceans' Initiative and has become a member of the Coalition for Disaster Resilient Infrastructure.

Prime Minister Narendra Modi held talks with his New Zealand counterpart Christopher Luxon in New Delhi yesterday. The discussions covered various aspects of India-New Zealand relations. In his press statement, Mr Modi said, they had detailed discussions on various aspects of the bilateral relationship, and both sides decided to strengthen and institutionalize the defence and security partnership. He said that, along with joint exercises, training, and port visits, a roadmap will be prepared for mutual cooperation in the defence industry. The Prime Minister said that it had been decided to initiate negotiations on a mutually beneficial Free Trade Agreement between the two countries, which will boost the potential for mutual trade and investment. In his statement, Mr. Luxon said

both sides looking forward to achieve a mutually beneficial Free Trade Agreement. He said New Zealand will increase its diplomatic presence in India.

## Maharashtra

In Maharashtra, tensions between two groups broke out last evening in the Mahal area of Central Nagpur. Rumors about the alleged vandalism of religious symbols led to communal tensions between the two groups, resulting in stone pelting and the burning of vehicles by some antisocial mob.

Police forces deployed for controlling the riot used teargas shells and cane-charge to disperse the mob in Chitnis Park and Mahal areas. Cyber teams searched CCTV footage and Police also did the combing operation to arrest about 15 anti social elements involved in violence clashes.

Union Minister Nitin Gadkari and Maharashtra Chief Minister Devendra Fadnavis have appealed the people not to believe in rumors and to maintain peace and harmony. Nagpur Police Commissioner Dr. Ravinder Singal has imposed prohibitary orders uner Section 163 of Bharatiya Nyay Sanhita in the Mahal area of Nagpur to restore law and order. Additional police personnel and a team from SPRF have also been deployed to keep the situation under control.

## Israeli airstrikes

Israeli airstrikes across the Gaza Strip have claimed the lives of more than 200 Palestinians, including women and children, according to Gaza's health ministry.

The renewed offensive follows the collapse of truce negotiations between Israel and Hamas, which had faltered over disagreements regarding the terms of the ceasefire's next phase.

The Israeli Defense Forces (IDF), in coordination with the Israeli Security Agency (ISA), confirmed the attacks, stating that they targeted Hamas infrastructure and operatives. The strikes have left widespread destruction and further strained the already dire humanitarian situation in Gaza.

The conflict in Gaza erupted on October 7, 2023, after Hamas launched a cross-border attack into southern Israel, killing around 1,200 people, mostly civilians, and capturing 251 hostages.Since then, Israel has pursued a relentless military campaign against Hamas.

## Tulsi Gabbard

US Intelligence Chief Tulsi Gabbard said that United States is deeply concerned about persistent persecution of religious minorities including Hindus in Bangladesh. In an interview to a private TV channel, US national intelligence chief was critical of the crumbling situation in Bangladesh and highlighted the Trump administration's firm resolve in tackling the extremist forces and Islamist terrorism. She said that the Trump administration is focused and committed to defeat the ideology that promotes Islamist terrorism globally.

Mrs. Gabbard said the Trump administration has already begun talks with Mohammad Younus-led interim government in Bangladesh. She also spoke about the nefarious plots by extremist elements and terrorists in setting the stage for the 'Islamic Caliphate' in various parts of the world including Bangladesh.

**P.RAJADURAI:NIR** **DPP**
**18.03.2025**

**PRALHAD JOSHI - NAGPUR VIOLENCE**

Union Minister Pralhad Joshi has said that the government of Maharashtra will take action against those involved in the Nagpur violence. Talking to reporters outside Parliament, Mr Joshi said, the State government is handling the situation efficiently.

**(Byte - Pralhad Joshi) byte in GNR mail**

Shiv Sena (Shinde) MP from Thane, Naresh Mhaske has alleged a conspiracy behind the incident hatched by the opposition. He also alleged that the investigation has revealed that outside people spread this violence.

**(Byte - Naresh Mhaske) byte in GNR mail**

Meanwhile Congress MP Pramod Tiwari told media in New Delhi that peace should prevail in Nagpur and the guilty should be punished.

Shiv Sena (UBT) MP Priyanka Chaturvedi has alleged that the law and order has collapsed in the state since the new government came to power.

**<><>DIPENDRA/1142**

**P.RAJADURAI** **DP-I**

**18-03-2025**

**CEC MEET-VOTER ID AADHAAR**

Chief Election Commissioner Gyanesh Kumar will hold a meeting in New Delhi this afternoon with secretaries from the Home Ministry, the legislative department and the CEO of UIDAI. The primary agenda of the meeting is to discuss the linking of Aadhaar identification numbers with voter ID .

The Election Commission has initiated a series of proactive measures to tackle longstanding electoral challenges. Key initiatives include resolving duplicate Voter ID issues within the next three months and training field-level political agents—such as booth-level, polling, counting, and election agents—on their critical roles. Additionally, to alleviate long queues at polling booths, the Election Commission has also announced that no polling booth in the future will have more than 1,200 electors.

**<><><>PRIYA/1006HRS**

**GAURAV EP-I**
**17.03.2025**
**COMMERCE-JITIN PRASADA**

Minister of State for Commerce and Industry, Jitin Prasada, has stated that India is a trusted partner for most European Union countries, citing its transparent policies, vibrant democracy, and long-standing relationships. Addressing the India-Europe Business Exchange Programme in New Delhi today, the Minister emphasized that this exchange will pave the way for greater synergies between India and the European Union, unlocking new avenues for trade, investment, and strategic cooperation.

The Minister highlighted that India and Europe have the potential to create a 21st-century trade framework that supports economic resilience, sustainability, and digital transformation. The Minister further noted that India boasts the third-largest startup ecosystem in the world, with nearly 1,50,000 startups and over 100 unicorns.

**<><>BHANU/1954 HRS**

**P.RAJADURAI DP-I**

**GAURAV :: KAVITA EP-I**
**17.03.2025**
**CHHATTISGARH - MAOISTS**

In Chhattisgarh, nineteen Maoists surrendered today in Bijapur district. District Superintendent of Police Jitendra Kumar Yadav said that a total reward of twenty-nine lakh rupees was announced for these Maoists. All these Maoists have been given an incentive amount of twenty-five thousand rupees each under the rehabilitation policy of the state government.

**Byte - SP (Audio file is attached)**

Meanwhile, a Maoist carrying a reward of one lakh rupees surrendered before the police in Kondagaon district today. Besides, a joint team of CRPF and district police force recovered a five-kg IED during a search operation in the Malevahi area of Dantewada district. The IED was deactivated on the spot.

**<>VIKALP SHUKLA/**
**RAIPUR/MAIL/ 1948HRS**